# నేను సర్దుకుపోవాలా?

**మాది కులాంతర వివాహం. చిన్నప్పటి నుంచి అమ్మావాళ్లు నన్ను స్వేచ్ఛగా పెంచారు. అతను మూడేళ్లు ప్రేమిస్తున్నానని వెంటబడ్డాడు. నన్ను ఇష్టపడేవాడిని దూరం చేసుకోవడం ఎందుకని పెళ్లికి ఒప్పుకున్నా. కానీ ఇప్పుడు అతను ప్రతి చిన్న విషయంలోనూ నాకు కండిషన్స్ పెడుతున్నాడు. అతనిని ఎలా మార్చాలి?**

**- ఓ సోదరి**

www.freegurukul.org
(Values, Skill Based Education In Digital)



ప్రేమ వివాహాల్లో సర్వసాధారణంగా కనిపించేది ముందుగా వ్యక్తుల మధ్య అనుబంధం. అయితే ఈ వ్యక్తుల మధ్య అనుబంధం ఏర్పడే క్రమంలో కుటుంబ నేపథ్యాలు, కుటుంబం పాటించే సంస్కృతీ విధానాలు వంటివన్నీ అప్రధానంగా కనిపిస్తాయి. అయితే పెళ్లి అయిన తర్వాత ఇద్దరి మధ్య ఆకర్షణ, ఒకరికొకరు ఇచ్చుకునే ప్రాధాన్యతలాంటివి తగ్గి, క్రమక్రమంగా కుటుంబాల నేపథ్యాలు ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. దీంతో ఒకరి నేపథ్యాల గురించి ఒకరికి అసంతృప్తులు లేదా అభద్రతా భావాల వల్ల ఇద్దరిలో ఏ ఒక్కరి కుటుంబాలైనా అవతలి వారిని తమ గుప్పిట్లో పెట్టుకుంటాయోమోననే అనుమానాలు పెరుగుతాయి. ఇలాంటప్పుడే మూడేళ్లుగా మీ మధ్య పరస్పరం పెంచుకున్నటు వంటి గౌరవం, విలువ, నమ్మకంలాంటివి ప్రముఖపాత్ర వహిస్తాయి. వీటిని గనుక మీరు తెరముందుకు తెచ్చుకుంటూ ఒకరికొకరు మనస్సు విప్పుకుని, నిస్సంకోచంగా మాట్లాడుకుంటే మీ మధ్య ఉన్న అపోహలు, అనుమానాలు దూరమౌతాయి. అలాగే మీరిద్దరి మధ్య కులాలవంటి తేడాలు ఉన్నా ఒకరికొకరు ప్రాధాన్యత ఇచ్చుకోబట్టే కదా ఒకటయ్యారు. అప్పుడు అప్రధానంగా అనిపించినవన్నీ ఇప్పుడు ప్రాధాన్యతను ఎందుకు సంతరించుకుంటున్నాయో ఆలోచించి చూడండి. గతంలో, ప్రస్తుతం మీ ఇద్దరి మధ్య ప్రవర్తనా విధానాల్లో తేడాలను గమనించండి. మీ ఇద్దరి మధ్య చనువును బట్టి మీరు సానుకూల పద్ధతిలో మాట్లాడుకుంటే ఈ కండీషన్స్ పెట్టడం, ఒకరికొకరు ఊపిరాడకుండా చేయడం లాంటివి తగ్గుముఖం పడతాయి. ★



**డాక్టర్ పద్మజ, సైకాలజిస్టు**

**జీవన సౌరభం**
www.freegurukul.org
(Values, Skill Based Education In Digital)
**తెలిసింది చాలా తక్కువని భావిస్తూ ఎప్పటికప్పుడు కొత్త విషయాలను తెలుసుకోవటానికి ప్రయత్నిస్తూ ఉండటమే జ్ఞానసముపార్జనకు నిజమైన సూత్రము.**